ఆంధ్ర సచిత్ర వారపత్రిక
విడి ప్రతి వెల 75 పైసలు
ఉదయం
విజయవాడ
మంగళవారం
4-1-1977
THEANDHRAPATRIKA
Regd. H / VJ No. 49
PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO
సంపుటం 63 సంచిక 270
పేజీలు : 6
వెల : 30 పైసలు

మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు
సుదర్శన్ ...

విదేశీ శక్తుల ప్రయత్నాల పట్ల నిరంతర అప్రమత్తత: శాస్త్రవేత్తలకు ప్రధాని హెచ్చరిక

భువనేశ్వర్, జనవరి 3 మనం ఎంచుకున్న పంథానుంచి మనలను దూరం చేయడానికి అనేకమయిన విదేశీ శక్తులు చేసే ప్రయత్నాల పట్ల నిరంతరం అప్రమత్తతో వ్యవహరించాలని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ నేడు భారతీయ శాస్త్ర వేత్తలకు హెచ్చరిక చేశారు.

శాస్త్ర, సాంకేతిక విషయాలలో పాశ్చాత్య శాస్త్రవేత్తల వాదాలను భారతీయశాస్త్రవేత్తలుపరాస్తం వినరాదని ఆమె చెప్పారు.

భారతీయ అవసరాలు, ప్రాధాన్యతల నుంచే భారతీయ సాంకేతిక శాస్త్ర విజ్ఞానాలు ఉద్భవించాలని ఆమె అన్నారు.

64వ భారతీయ సైన్సు మహాసభను ప్రధాని నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు.

పాశ్చాత్య దేశాల సాంకేతిక పద్ధతులవల్ల భారతీయ శాస్త్రవేత్తలు ప్రభావితం కారాదని ప్రధాని చెప్పారు.

కొత్త సంవత్సరంలో భారతీయ శాస్త్ర విజ్ఞానం ఇతోధికమయిన విజయం సాధించాలన్న ఆకాంక్షను ఆమె వ్యక్తం చేశారు. స్వావలంబనం కృషివల్ల శాస్త్ర వేత్తలు, సాంకేతిక నిపుణులపై ప్రత్యేకమయిన బాధ్యత పడిందని ఆమె చెప్పారు.

వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థను పారిశ్రామికంగా బాగా అభివృద్ధి చెందిన దేశాల అదుపు నుంచి అంత తేలికగా బయటపడలేదని మనం తెలుసుకొన్నామని, మన స్వావలంబన శక్తి అభివృద్ధికి బదులుసంపన్న దేశాలఅదుపును పటిష్ఠం చేయడానికి దోహదించే సాంకేతిక, ఆర్థిక, విధానాలు అనుసరించవలసిందిగా కొన్నిసార్లు ప్రచ్ఛన్నంగా, కొన్నిసార్లు బాహాటంగా మనకుసలహాలు వస్తూవుంటాయని ఆమె అన్నారు.

స్వావలంబన సాధనకు మనం కష్టపడి పని చేస్తున్నప్పటికీ వాతావరణంఒడుదుడుకులవల్లఆహారంవంటి మౌలిక అవసరాలనుతీర్చే విషయంలో మనం ఇంకా దుర్బలంగానేవున్నామన్నారు.

మన ప్రజలను సంతుష్టిపరచడానికి మన భద్రతను పరిరక్షించడానికి అంతర్జాతీయ వ్యవస్థలో మన వ్యక్తిత్వాన్ని పరిరక్షించుకోడానికి ఆహారం, ఇంధనంవంటి ముఖ్యమయినరంగాలలో స్వయం సమృద్ధిని సాధించుకోవాలని ఆమె పేర్కొన్నారు.

జనాభాను స్థిరీకరించాలన్న జాతీయ విధానాన్ని అమలు పరచడానికి, ఒక ఉద్యమం ప్రారంభించటం ద్వారా తోడ్పడవలసిందని శ్రీమతిగాంధీ శాస్త్రవేత్తలను కోరారు.

సాంకేతిక రంగంలో కొత్తగా కనుగొన్న విషయాల అనుకూల, వ్యతిరేక ప్రభావాలను సాంఘిక శాస్త్రవేత్తలు, సాంకేతికజ్ఞులు, సమిష్టి బృందం పరిశీలించాలని ఆమె చెప్పారు.

సైన్సు మహాసభకు మొత్తం 2500 మంది శాస్త్రవేత్తలు హాజరవుతున్నారు. వీరిలో విదేశీ శాస్త్రవేత్తలు కూడా ఉన్నారు.

మహాసభ అధ్యక్షుడు డాక్టర్ సేత్నా మాట్లాడుతూ, సహజ వనరులను అభివృద్ధి చెందిన దేశాలు తమ అవసరాల కోసం, తప్పు అంతర్జాతీయ కార్పొరేషన్ల కోసం దోచుకుంటున్నాయనీ, సహజ వనరులను పరిరక్షించుకోవడానికి వర్ధమాన దేశాలు చేతులుకలపాలని అన్నారు.

భువనేశ్వర్‌లో ప్రధానికి ఘనస్వాగతం

భువనేశ్వర్, జనవరి 3 : ఒరిస్సాలోదుర్భిక్షానికి గురిఅయిన గిరిజన ప్రాంతాలలో పర్యటించడానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ నేటిఉదయం ఇక్కడకు వచ్చారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ వినాయక్‌ఆచార్య, రక్షణశాఖసహాయమంత్రి శ్రీజానకీవల్లభపట్నాయక్, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీచింతామణిబేవా, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామచంద్రరథ ప్రధానికి ఘనస్వాగతం యిచ్చారు. విమానాశ్రయం నుంచి హెలికాప్టరులో ప్రధాని రాజభవనానికి చేరుకున్నారు. అక్కడ గవర్నర్ శివనారాయణ శంకర్ మంత్రులు శాసనసభాపతి పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు ప్రధానికి స్వాగతం యిచ్చారు.

రాజభవన్‌లో కొద్దిసేపు ఆగిన తరువాత శ్రీమతి గాంధీ 64వ భారతీయ సైన్స్ కాంగ్రెసు ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేయడానికి వెళ్ళారు.

ప్రధాని రేపు ఉదయం హెలికాప్టరులో కియోంఝారుసమహారానికి వెళ్లి గిరిజనులను కలుసుకుంటారు.

సహజ వనరుల పరిరక్షణకు ఉమ్మడి కృషి: వర్ధమాన దేశాలకు డా. సేత్నా సూచన

భువనేశ్వర్, జనవరి 3 : అభివృద్ధి చెందిన దేశాల ...



శ్రీశైలం ప్రాజెక్టుపై వచ్చే మూడు మాసాల్లో మరో రు 5 కోట్లు ఖర్చు: శ్రీ రాజారాం వెల్లడి

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, జనవరి 3 : శ్రీశైలం విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణంపై వచ్చే మూడు మాసాలలో మరొక అయిదు కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు పెట్టబోతోంది

విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి శ్రీ జి రాజారాం సోమవారం మధ్యాహ్నం సచివాలయంలో విలేఖరులకు యీ విషయం తెలిపారు.

1976—77 లో ఇప్పటివరకు 25 కోట్ల రూపాయలు ఖర్చు అయిందని ఆయన అన్నారు. అదనంగా అయిదు కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది

1978 జులై, ఆగస్టు మాసాల్లో 110 మెగావాట్ల మొదటి యూనిట్ ఉత్పత్తి అనుకున్నట్లు ప్రారంభించాలంటే వచ్చే ఏడాది కనీసం 40 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంటుందని శ్రీ రాజారాం చెప్పారు. ప్రస్తుతం సివిల్ పనులే ఈ ప్రాజెక్టు వద్ద జరుగుతున్నాయి.

మొత్తంమీద ఇప్పటి దాకా 80 కోట్ల రూపాయలు దీనిపై ఖర్చు అయిందనీ, ప్రాజెక్టు పూర్తికావడానికి యిప్పటి అంచనాల ప్రకారం 200 కోట్ల రూపాయలు వరకు ఖర్చు పెరుగుతుందని అంకుంటున్నామనీ మంత్రి చెప్పారు

కొత్త విద్యుత్ కేంద్రాలు ఉత్పత్తి ప్రారంభించే కార్యక్రమం అనుకున్న ప్రకారం సాగాలంటే 1977—78లో విద్యుచ్ఛక్తి బడ్జెట్ 150 కోట్ల రూపాయలకు మించుతుందని ఆయన చెప్పారు. 1976—77లో ఇందుకోసం 113 కోట్ల రూపాయలు కేటాయించబడింది.

జాతి సమైక్య భావాభివృద్ధి: రాష్ట్రపతి హితవు

మధురై, జనవరి 3 భారతదేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న దారిద్ర్యం అజ్ఞానం, రుగ్మత అనే బ్రహ్మాండమైన సమస్యలను పరిష్కరించుకొని అభివృద్ధి చెందడానికి ముందు ఒక దేశంగా అది మన గలగడం ముఖ్యమని, దానిని సాధ్యం చేయడానికి ప్రతి పౌరుడు మనసులోను, హృదయంలోను జాతీయ సమైక్యానికి పునాదులు వెయ్యాలని రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్ నేడిక్కడ పేర్కొన్నారు.

మధురై విశ్వవిద్యాలయం దశవార్షిక ఉత్సవాల ప్రారంభ సభలో ఆయన ప్రసంగాన్ని తమిళనాడు గవర్నర్ సలహాదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యం చదివారు. జాతీయ సమైక్యం అన్నది భారత్ అభివృద్ధికి ఎంత ముఖ్యమో దాని మనుగడకు కూడా అంతే ముఖ్యమన్న విషయం స్పష్టమని రాష్ట్రపతి తమ ప్రసంగంలో తెలిపారు

జాతీయ సమైక్యం పెంపొందించడానికి అవరోధం కలిగించే శక్తులను అణచివేయడానికి తీసుకోవలసిన చర్యలను గురించి వివరిస్తూ, ప్రతి పౌరుడు భారత్ గత చరిత్రను, వర్తమాన చరిత్రను తెలుసుకోవాలని, జాతులు, భాషలు, సంస్కృతులు మొదలయిన వాటి విషయంలో ఎంతో భేదా వున్న మనందరిని ఏకం చేస్తుందే మౌలిక ఐక్యతా శక్తిని అర్థం చేసుకోవాలని ఆయన కోరారు.

దారిద్ర్యం, అసమానత్వం అనే బ్రహ్మాండమైన సమస్యలను సృష్టించిన మన సాంఘిక కట్టుబాట్లలోని బలహీనతలను, మన వైఫల్యాలను, పరిమితులను ప్రతి పౌరుడు గుర్తించాలని రాష్ట్రపతి చెప్పారు. మనం నిర్మించ ప్రయత్నిస్తున్న సమసమాజం స్వరూప స్వభావాలను స్పష్టంగా తెలుసుకొని వుండడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు.

భారతదేశంలో పుట్టిన ప్రతి ... తనంత తానుగా భారతీయ ... చేసుకొనేట్టు చెయ్యడం మన బాధ్యత అనీ, ఈ సందర్భంగా విద్య ... చాలా ముఖ్యమైన పాత్ర నిర్వహించవలసి వున్నదనడం స్పష్టమని ఆయన వివరించారు. ఈ విషయంలో ... మార్గాల ద్వారా, సామూహిక ప్రచారసాధనాల ద్వారా బయట కూడా కొనసాగాలని ఆయన చెప్పారు.

కాగా మాతృ దేశాన్ని గురించి పూర్తిగా తెలుసుకున్నంత మాత్రాన చాలదనీ, తల్లిని ప్రేమించినట్లుగానే మాతృభూమిని కూడా ప్రేమించడం నేర్చుకోవాలని రాష్ట్రపతి పేర్కొన్నారు. జాతీయ సమైక్యానికి ఎల్లప్పుడు శక్తిని సమకూర్చేది ఈ ప్రేమేనని ఆయన ఉద్ఘాటించారు.

తరచు ఎదురయ్యే సమస్యలను, సవాళ్లను సంతృప్తికరంగా పరిష్కరించుకోవడానికి గల శక్తి, ఇతర దేశాలకు కూడా తోడ్పడ ...

పచ్చికొబ్బరి నుంచి నూనె, నీటితో తేనె

కొచ్చిన్, జనవరి 3· ఇన్నాళ్ళు ఎండుకొబ్బరి నుంచి మాత్రమే నూనె తీస్తున్నారు. ఇప్పుడు పచ్చికొబ్బరి నుంచి కూడా నూనెతీసే ఏర్పాటు జరుగుతోంది. అంతే కాదు ఖాళీ కొబ్బరిపెంకు నుండి వంట గ్యాసు, కొబ్బరినీటినుండి తేనెకూడాలభించే ఏర్పాటు చేస్తున్నారు.

కేరళలోని త్రిచూరు జిల్లాలోని ఎడవర్ గ్రామంలో ఏర్పాటయిన ఫ్యాక్టరీలో ఈ కొత్తరకం ఉత్పత్తులు చేస్తారు.

ఈ కొత్త పద్ధతిని రూపొందించిన వారు శ్రీ టి. వి. పి. నాయర్. సాంప్రదాయిక పద్ధతిలో ఎండుకొబ్బరి నుంచి కొంతకాలం నూనెమాత్రమే లభించేది. కొబ్బరిపిండి కూడా లభించేది

ఒకటిన్నరకోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటుచేసిన కొత్త ఫ్యాక్టరీకి చైర్మన్ శ్రీ నంబియార్ నెలరోజులలో కొత్తఫ్యాక్టరీ పనిచేయడం మొదలు పెడుతుందనితెలియజేస్తున్నారు.

ఈ ఫ్యాక్టరీలో రోజుకు లక్ష పచ్చి కొబ్బరి కాయలు ఉపయోగిస్తారు. వీటిద్వారా 11 టన్నుల మేలిరకం నూనె, రెండు టన్నుల ప్రొటీన్, మూడు టన్నుల పిండి, టన్ను తేనే, అయిదు టన్నుల కార్బన్, అయిదు టన్నుల రసాయనాలు, వంట గ్యాస్ ఉత్పత్తి అవుతుంది.

16 ఎకరాలలో ఈ కర్మాగారం ఏర్పాటు యింది. ప్రారంభంలో 400 మంది పని చేస్తారు.

సాంప్రదాయంగా వస్తున్న పద్ధతి కంటే ఈ కొత్త పద్ధతి ఉత్పత్తుల విల్వ పదిరెట్లు లాభం సమకూరుస్తుంది. ... చాలా ఎక్కువ అన్న అభిప్రాయాన్ని శ్రీ నంబియార్ వెలబుచ్చారు. అంతేకాదు అది చాలా ఖర్చులో కూడినది.

పేదల సముద్ధరణ ద్వారానే దేశ ప్రతిష్ఠత: ప్రధాని వివరణ

భువనేశ్వర్, జనవరి 3 : అంతరంగిక ... అన్నారు.

శిస్తు రిమిషన్‌కు మార్గదర్శక సూత్రాలు: మంత్రి రంగారెడ్డి వివరణ

కలకత్తా క్రికెట్ టెస్టు : ఇంగ్లండు జట్టు 6 వికెట్లకు 285 పరుగులు

బస్సు ప్రమాదంలో 34 మంది మృతి

45 కోట్ల ఏళ్ళ క్రితం సహారాలో దక్షిణ ధ్రువం

ఎన్నికలను గుర్తు వెలువడిన వార్తలు: ఓమ్ మెహతా ఖండన

మైనాలో పెక్కుచోట్ల తిరుగుబాటు : వందలాది మంది మరణం

రాష్ట్రపతి ఆరోగ్యం

ప్రపంచ ప్రజలను దగ్గరచేసే సినిమాలు: శుక్లా వివరణ

మారిషస్ ఉపాధ్యక్షుడు తిరుపతి ప్రయాణం

భిక్షాటనం నిరోధక చట్టం గట్టిగా అమలు : రాష్ట్ర గవర్నర్ ఆర్డినెన్సు

రాజ్యాంగ సవరణ చట్టంలో 36 క్లాజులు అమలు: ప్రభుత్వ ప్రకటన

పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్
ఏలూరు.
ప్రకటన

లోగడ 7—9—1976వ తేదీన పశ్చిమగోదావరి జిల్లాపరిషత్‌లో ఉద్యోగములకు సాధారణ రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరగా షెడ్యూలు తెగల అభ్యర్థుల నుండి కేటాయించిన ఖాళీలకు సరిపడు దరఖాస్తులు రానందున వారికివిర్ణయించిన సీట్లుఖాళీగానున్నవి వాటిని భర్తీ చేయుటకు షెడ్యూలు తెగల అభ్యర్థులనుండి ఈ క్రింది ఒకటవ షెడ్యూలు దాఖలా ఉద్యోగములకు పరిమిత రిక్రూట్‌మెంటుకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

2 రెండవ షెడ్యూల్ల దాఖల ఉద్యోగములకు అన్ని కులముల, జాతులవారు దరఖాస్తు చేసుకోవచ్చును.

3. ఈ క్రింది ఒకటవ రెండవ షెడ్యూల్ల దాఖలా ఉద్యోగములకు "కార్యదర్శి జిల్లా పరిషత్, పశ్చిమ గోదావరి, ఏలూరు చిరునామాకు ది 25—1—1977 తేది లోపుగా తిరుగు రసీదు పొందు రిజిస్టరు టపాలో, అందుపట్లగా పైన వివరించిన విధముగా దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు అరటావు సైజు తెల్లకాగితముపైన ఈ క్రింది తెలుపబడిన వివరములతో పంపవలెను

..............ఉద్యోగము కొరకు దరఖాస్తు

1. దరఖాస్తుదారుని పేరు పూర్తిగా
2. తండ్రి లేక సంరక్షకుని పూర్తి పేరు. దరఖాస్తుదారు వివాహితస్త్రీ అయినచో భర్త పూర్తి పేరు.
3. ప్రస్తుత చిరునామా.
4. శాశ్వత చిరునామా.
5. పుట్టిన స్థలము, తాలూకా, జిల్లా
6. పుట్టిన తేది (ధ్రువపత్రము నకలుతో)
7. విద్య మరియు సాంకేతిక అర్హతలు.
   ఎ. సాధారణ విద్యార్హతలు.
   బి వృత్తి లేక సాంకేతిక విద్యార్హతలు (ధ్రువ పత్రముల నకళ్లతో)
8. షెడ్యూల్డు కులములు లేక తెగలు లేక వెనుకబడిన తరగతులలో చేరిన ఒకదానికి చెంది ఉన్నచో కులము లేక తెగ లేక వెనుకబడిన తరగతి యొక్క వివరములు (ధ్రువ పత్రముతో)
9. ఇదివరకు ఏదయినా ఉద్యోగములో ఉన్న యెడల దానివివరములు [ధ్రువపత్రములతో]
10. రుసుము చెల్లింపు బ వతు చలానా వగైరా వివరములు
11. ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ఆఫీసులో పేరు నమోదు చేయబడియున్నచో ఆ ఆఫీసు నంబరు మరియు తేది.
12. అభ్యర్థి సంతకము

4. హిందీ పండితుల ఉద్యోగములకు షెడ్యూలు తెగలవారు మాత్రము దరఖాస్తు పెట్టవలెను. మిగిలిన కులములు వారుల దరఖాస్తులు అంగీకరించబడవు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల, ఉర్దూ హెడ్మాస్టర్ గ్రేడ్ ఉద్యోగములకు మాత్రమే అన్ని జాతులవారు దరఖాస్తు చేసుకొనవచ్చును.

5 షెడ్యూలు కులములు లేక తెగలకు చెందినవారు తప్ప మిగిలిన దరఖాస్తుదారులు రూ. 5 లు (అయిదు రూపాయలు మాత్రము) రుసుమును తమ దరఖాస్తుతో చెల్లించవలెను. అభ్యర్థులు తమ రుసుమును పశ్చిమ గోదావరి జిల్లాలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిలో గాని, ప్రభుత్వ ఖజానాలలోగాని 'పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ జనరల్ ఫండ్స్' ఖాతాకు జమకట్టి అసలు చలానును దరఖాస్తుతో జతపరచి పంపవలెను. లేదా ఇండియన్ పోస్టల్ ఆర్డర్లు, పశ్చిమ గోదావరి జిల్లాపరిషత్ కార్యదర్శి వారికి, ఏలూరు లోని హెడ్ పోస్టాఫీసులో చెల్లించు విధముగా పంపవలెను.

6. షెడ్యూలు కులములు లేక తెగలకు చెందిన దరఖాస్తుదారులు మాత్రమే రుసుము చెల్లించనవసరములేదు. అట్టి దరఖాస్తుదారులు తమ కులము లేక తెగను తెలియ పరచు ధ్రువపత్రము సరిగా తాలూకా "తహశీల్దారు" గారు లేక "డిప్యూటీ తహశీల్దారు" గారి వద్ద నుండి పొందబడినదై దరఖాస్తునకు జతపరచవలెను.

7. వెనుకబడిన వర్గములకు చెందిన అభ్యర్థులు తమ దరఖాస్తులతోపాటు ఈ క్రింది నమూనాలో ఒక ధ్రువపత్రమును ఒక గెజిటెడ్ అధికారి నుండి పొంది జతపరచవలయును.

"కమ్యూనిటి సర్టిఫికెట్"

. .. .. గ్రామములో నివసించుచున్న శ్రీ / శ్రీమతి . . . గారి కుమారుడు / కుమార్తె / భార్య,అయిన శ్రీ/శ్రీమతి / కుమారి . . . నేటి వరకు సవరించబడిన జి. ఓ.ఎం. ఎస్. నెం.1793 (విద్య), తేది23.9.70లో నిర్దేశించిన . . . . గ్రూపులో పొందుపరించిన . . . . వెనుకబడిన కులమునకు చెందిన వారని ఇందుమూలంగా ధృవీకరించుచున్నాను.

స్థలము : సంతకము :-
తేది : హోదా :
(ఆఫీసు సీలు)

8. సెలెక్షన్ తేది నుండి ఒక సంవత్సరము కాలము మాత్రమే సెలెక్షను లిస్టు అమలులో నుండును. ఆ లోపుగా ఉద్యోగము లభించిన వారి పేర్లు సెలెక్షను లిస్టు నుండి నోటీసు లేకుండా తొలగించబడును.

9. ఒకే అభ్యర్థి తమ అర్హతల ననుసరించి ఏ పోస్టుకైనను లేక అట్టి అర్హతలను బట్టి అన్ని పోస్టులకు దరఖాస్తు చేయవచ్చును. ఒక పోస్టుకు పెట్టిన దరఖాస్తు వేరొకపోస్టునకు అంగీకరించబడదు. ప్రతి దరఖాస్తు పైభాగము కవరులో ఫలానా ఉద్యోగమునకు దరఖాస్తు అని కవరుపై వివరముగా వ్రాసి పంపవలెను.

10. పై నిబంధనలకు ఎటువంటి సడలింపు ఉండదు. అసంపూర్తి దరఖాస్తులు రుసుము చెల్లించని దరఖాస్తులు, సకాలములో చేరని దరఖాస్తులు అంగీకరించబడవు.

11. అభ్యర్థులు ఇంటర్వ్యూకు పిలిచిన తేదికి వారి స్వంత ఖర్చులపై హాజరు కావలసి ఉండును.

ఒకటవ షెడ్యూలు : షెడ్యూల్డు తెగలకుమాత్రమే పరిమిత రిక్రూట్‌మెంట్

వ.నెం.	పోస్టుపేరు	కేటాయించిన ఖాళీలు				వయస్సు	అర్హతలు	రిమార్కులు
		[illegible]	[illegible]	[illegible]	[illegible]			
1	2	3	4	5	6	7	8	9
1.	హిందీ పండితులు గ్రేడు II	1	...	1	....	[illegible]	వివిధ పోస్టులకు విద్యా శాఖ వారిచే నిర్దేశింపబడి ప్రస్తుతము అమలులో నున్న కనీసపు విద్యార్హతలు కలిగి ఉండవలెను. జీత భత్యములు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం యివ్వబడును.	[illegible]
	రెండవ షెడ్యూలు: అన్ని కులములు జాతులకు సాధారణ రిక్రూట్‌మెంట్							
1.	సెకెండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు	75	13	25	10	డిటో	డిటో	
2.	ఉర్దూ హెడ్మాస్టర్ గ్రేడ్ ఉపాధ్యాయులు	1				డిటో	డిటో	

(సం) కళా వెంకటరావు,
కార్యదర్శి,
జిల్లాపరిషత్, పశ్చిమ గోదావరి, ఏలూరు.

స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌వారి ఖమ్మంజిల్లా పరవతి పథకాన్ని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కలెక్టర్ శ్రీ ఎ.వి.కె. ప్రసాదుకు అందజేస్తున్న దృశ్యం. బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.కె. దత్త, జనరల్ మేనేజర్ శ్రీ పాండురంగారావుకూడా చిత్రంలో వున్నారు.

దేశ ప్రగతికి సంజయ్‌గాంధీ 5 సూత్రాల కార్యక్రమం అనివార్యం : శ్రీ బన్సీలాల్

చండీఘర్, జనవరి 3 : దేశ ప్రజలకు శ్రీ సంజయ్ గాంధి అందించిన సూత్రాల కార్యక్రమం అత్యంత ఆవశ్యకం అని, రక్షణ మంత్రి శ్రీ బన్సీలాల్, ఇక్కడ పేర్కొన్నారు. దేశ ప్రజల శ్రేయో సౌభాగ్యానికి అది అత్యవసరం అని వివరించారు.

శ్రీ సంజయ్ గాంధివంటి నాయకుడు లభించటం దేశంలో యువజనుల అదృష్టం అని ఆయన అన్నారు. యువజనుల కార్యకలాపాలకు శ్రీ సంజయ్ గాంధి కొత్త విధము తీసుకొనివచ్చారు అని ఆయనఅన్నారు.

శ్రీ సంజయ్ గాంధి వాస్తవిక దృక్పథం గలవారుగాని, అభివృద్ధి నిరోధకులు కాదని ఆయన అన్నారు. హర్యానాలోని కురుక్షేత్ర జిల్లా లాడోర్‌లో, ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ, శ్రీ బన్సీలాల్ ఆ విధంగా చెప్పారు.

శ్రీ సంజయ్ గాంధిని అభివృద్ధి నిరోధకుడని విమర్శించినవారే, అభివృద్ధి నిరోధకులని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బి డి గుప్తా మాట్లాడుతూ అన్నారు.

కర్నాల్‌వద్ద పూడానిలోని శివుడాని ఓడరేవద్ద యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో, అంతకుముందు, శ్రీ బన్సీలాల్ మాట్లాడుతూ యువజనులు కష్టించి పని చేయటం వాటే విధంగా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో కొనసాగించే యెడల దేశం స్వర్గసీమ కాగలదనటంలో సందేహంలేదని చెప్పారు.

ఈ శ్రమదాన శిబిరంవద్ద యువజనులు 3.5 కిలో మీటర్ల మురుగుకాల్వ త్రవ్వకం సాగిస్తున్నారు.

ఇటువంటి ప్రయోజనకరమైన పని చేస్తున్నందుకు శ్రీ బన్సీలాల్ యువజనులను అభినందించారు.

12 గంటలపాటు నృత్య ప్రదర్శనలు

లండన్, జనవరి 3 : న్యూ ఇయర్స్ డే సందర్భంగా బ్రెజిల్ ప్రజలు 12 గంటల పాటు ఏకధాటిగా వీధులలో నృత్య ప్రదర్శనలు చేశారు..

కాని మిగతా ప్రపంచంలో అంతగా ఉత్సాహ వాతావరణం కనిపించలేదు.

చాలా దేశాలు గత మూడేళ్లుగా ఆర్థిక మాంద్యానికి గురై అయినవి. కొత్త సంవత్సరం ఆశాజనకంగా ఉంటుందని ఈ దేశాల వారు ఆశిస్తున్నారు. అందువల్ల ఈ దేశాలలో న్యూ ఇయర్స్ డే ఉత్సాహం కనబడ లేదు.

చైనాలో చాలా ప్రాంతాలలో అంతర్యుద్ధం జరుగుతోంది. సెచువాన్ రాష్ట్రంలో రక్తపాతం విపరీతంగా జరిగినట్లు వార్తలు తెల్పుతున్నాయి.

నూతన సంవత్సరం సందర్భంగా పెకింగ్ నాయకత్వం యిచ్చిన సందేశంలో కూడా తీవ్రవాద శక్తులను అణచివేయాలన్న పిలుపు ఉన్నది. అమెరికా, రష్యాల మధ్య ఘర్షణ కొనసాగుతున్నది.

ఆఫ్రికా దక్షిణ భాగంలో గత వేసవి నుండి శ్వేత జాతీయులకు, నల్లజాతివారికి మధ్య భీకరంగా పోరాటాలు కొనసాగుతున్నవి. తమ దేశంపై కమ్యూనిస్టుల దాడినుంచి మని దక్షిణాఫ్రికా ప్రధాని జాన్ వర్‌స్టర్ మొన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బ్యాంకు సిబ్బంది మోసం : సి. బి. ఐ. దర్యాప్తు

కొచ్చిన్, జనవరి 3 :అధికారం, నిధుల దుర్వినియోగం నేరాలపై సి. బి. ఐ. అధికారులు ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకుకు చెందిన ఒక బ్రాంచి మేనేజరు పైనా, క్యాషియరుపైనా, మరి యిద్దరు ఉద్యోగులపైనా చార్జిషీట్లు దాఖలు చేశారు.

హెచ్. ఎం. టి. లోని ఒక గుమాస్తాపై కూడా యిదే చర్య తీసుకున్నారు.

1974 నవంబరులోను, 1975 మేలోను ఈ బ్యాంకు ఉద్యోగులు ఫోర్జరీ నేరాలు చేశారు. ఎకౌంట్లు తారుమారు చేశారు. ఈ విధంగా వీరు 252 వేల రూపాయలను దుర్వినియోగపరచారు. ఈ డబ్బును తమ వ్యక్తులకు యిచ్చి లాభాలు పంచుకున్నారు.

నేరం జరుగుటవడగానే వీరిని సస్పెండ్ చేశారు.

విజయవాడలో వాసెక్టమీ శస్త్ర చికిత్సలు

విజయవాడ, జనవరి 3 : విజయవాడ మునిసిపాలిటీవారు యిక్కడ జలరంగవ్ సత్రంలో నిర్వహించిన వాసెక్టమీ శిబిరంలో 2011 వాసెక్టమీ శస్త్రచికిత్సలు చేశారు. 75 రోజులు ఈ శిబిరం సాగింది. ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జనుల సంఘంవారు ఈ శిబిర నిర్వహణలో సహకరించారు.

మునిసిపల్ ఉత్సవ సమావేశంలో ప్రతి నాధికారి శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డి మాట్లాడుతూ అందుకు వందల ఆపరేషనులు చేయా లనుకున్న యీ శిబిరం నాడు వేలకుపైగా ఆపరేషనులు చేయడం ముదావహమన్నారు. ఈ సంవత్సరానికి 6340 కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు విజయవాడ మునిసిపాలిటీ లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది. అందులో సగం యీ శిబిరంలోనే జరిగాయన్నారు.

ప్రతి రోజు శస్త్రచికిత్సలు చేయించుకున్నవారిలో లాటరీ తీసి బహుమతులు గా ... రు. 50 వంతున ... ఇవ్వడం జరిగింది. ఇది సివిల్ అసిస్టెంట్ సర్జనుల సంఘంవారు ఏర్పాటు చేశారు.

శిబిర కార్యదర్శి డాక్టర్ అమరేంద్ర ప్రసంగించారు.

—:0:—

దివి తాలూకా సన్నకారు రైతుల సంఘం విజ్ఞప్తి

బందరు, జనవరి 3 : ఈ ఏడాది సీజనులో చల్లపల్లి పంచదార మిల్లు పని ప్రారంభించి 15 రోజులైనా, చెరకుకు సొమ్ము చెల్లించుట జరుగలేదని, పాత బకాయిలు కూడా యివ్వటంలేదని, ఈ విషయంలో తగిన చర్య తీసుకోవలసిందిగా ముఖ్యమంత్రిని కోరుతూ, దివితాలూకా సన్నకారు, చిన్నకారు రైతుల సంఘం కన్వీనర్ శ్రీ కేసిని వెంకట్రావు తంతిద్వారా విజ్ఞప్తిచేశారు. పరిశ్రమల మంత్రికి, పంచదార డైరెక్టరుకు కూడా తంతి పంపారు. కృష్ణాజిల్లా కలెక్టరుకు కూడా స్వయంగా ఒక తంతి ఇచ్చారు. [స.వి.]

చమురు వనరుల వృద్ధికి విశేషావకాశాలు: మాలవ్యా ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 3 : దేశంలోను, సాగర గర్భంలోను చమురు అన్వేషణ, ప్రత్యామ్నాయ కార్యక్రమాన్ని తీవ్రతరం చేయడం, చమురు పరిశ్రమను పునర్వ్యవస్థీకరించడం ఈ రెండు కార్యక్రమాలకు కేంద్ర పెట్రోలియం మంత్రిత్వ శాఖ నూతన సంవత్సరంలో ప్రాధాన్యమిస్తున్నది.

దేశంలో చమురు, గ్యాస్ ఉత్పత్తులు పెంపొందించడం, 1980నాటికి దేశీయావసరాలలో చాలా భాగాన్ని తీర్చడానికి ప్రయత్నించడం ప్రధాన లక్ష్యం.

వచ్చే దశాబ్దం మధ్యకాలం నాటికి చమురు ఉత్పత్తిలో స్వావలంబనం సాధించగలమని ప్రభుత్వం భావిస్తున్నది.

1976లో చమురు రంగంలో పెద్ద విజయాలు సాధించబడినవి. అందువల్ల మన సాంకేతిక నిపుణులు, శాస్త్రజ్ఞులు చమురు వనరుల అభివృద్ధిలో గల లక్ష్యాలను సాధించడంలో కృతకృత్యులు కాగలరని విశ్వసించబడుతున్నది.

1976లో సాగర గర్భంలో రెండు పెద్ద చమురు బావులు కనుగొనడం జరిగింది. చమురురంగంలో యిది పెద్ద విజయం. 1976లో బొంబాయి హైలో సాగర గర్భంలో మొదటిసారిగా చమురు బావి కనుగొనబడింది.

30 బావుల గుంపుతో సొసైటీరంలో మూడు బావుల ద్వారా విశేషంగా చమురు లభించడంవల్ల ప్రభుత్వరంగంలోని చమురు, సహజవాయువుల సంస్థకు గొప్ప విజయం లభించింది.

బొంబాయి హైలో 1976 మే 21వ తేది నుంచి చమురు ఉత్పత్తి కూడా ప్రారంభమయింది. చమురు బావి కనుగొనబడిన తరువాత ఇన్ని వాణిజ్య పరంగా ఉత్పత్తి చేసి మార్కెట్‌లోకి ఇంత తక్కువ కాలంలో సరఫరా చేయడం ఎక్కడా జరగలేదని పేర్కొనబడింది.

దేశంలో చమురు ఉత్పత్తి పెరుగు అవకాశాలు బాగా మెరుగుపడినవని పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ కె. డి మాలవీయ చెప్పారు.

1976—77లో ఉత్పత్తి లక్ష్యం 94.6 లక్షల టన్నులు. ఈ లక్ష్యానికి మించి ఉత్పత్తి జరుగగలదని ఆయన అన్నారు.

1977—78లో ప్రణాళికా లక్ష్యం 100.9 లక్షల టన్నులు. కొత్త బావుల ఫలితంగా యీ లక్ష్యం కూడా అధిగమించబడగలదని భావిస్తున్నారు.

మోటారుసైకిల్‌కు నిప్పు అంటుకుని ఇద్దరి సజీవదహనం

భద్రాచలం, జనవరి 3 : ఇక్కడకు సుమారు 25 కిలోమీటర్ల దూరంలోని గౌరీధనిపేట వద్ద 70 ఏళ్ల వయస్సు గల ఒక వృద్ధురాలు, ఆరు సంవత్సరాల వయస్సుగల ఆమె మనుమడు తాము ప్రయాణం చేస్తున్న ఒక మోటారుసైకిల్‌కు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోగా సజీవంగా దగ్ధులై పోయారు. ఈ దుర్ఘటన శుక్రవారంనాడు సంభవించింది.

వృద్ధురాలి కుమారుడుమోటారుసైకిల్‌లో పెట్రోలు పోస్తుండగా ఈ ప్రమాదం సంభవించినదట

వృద్ధురాలు, ఆమె కుమారుడు, మనుమడు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలను చూచేందుకు భద్రాచలం వెడుతుండగా ఈ దుర్ఘటన తటస్థించింది.

రైతులకు సహాయం: బ్యాంకులకు మంత్రి లక్ష్మణదాసు సూచన

బందరు, జనవరి 3 : బంటుమిల్లి పంచాయతీ సమితి త్రైమాసిక సమావేశం శనివారం 14 న జరిగింది. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి శ్రీ ఎస్. లక్ష్మణదాసు మాట్లాడుతూ రైతులకు సాయపడడానికి బ్యాంకులు కూడా ముందుకు రావాలన్నారు. బ్యాంకులు కూడా తక్కువ వడ్డీకి సహాయ సహకారాలు కలుగజేయాలన్నారు.

విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మాట్లాడుతూ తుఫానువల్ల రైతుల స్థితి దయనీయంగా వున్నదన్నారు.

శాసన సభ్యుడు శ్రీ పిన్నంటి ఏమిదేశ్వరరావు, శ్రీ ఎస్. కె. ఎస్. ప్రభాకరావు కూడా మాట్లాడారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. అంకినీడు, శాసన సభ్యుడు శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ ఘంటా కృష్ణమూర్తి, శ్రీ హెచ్. హనుమయ్య ఆర్. డి. ఒ. శ్రీ వై. చక్రధరరావు ప్రభృతులు సమావేశంలో పాల్గొన్నారు. బి. డి. ఒ. శ్రీ ఎస్. దశరథరామయ్య స్వాగతం పలికారు.

బంటుమిల్లి పంచాయతీ కార్యాలయానికి శ్రీ లక్ష్మణదాసు ప్రారంభోత్సవం చేశారు. ప్రెసిడెంట్ శ్రీ పి. కుటుంబరావు స్వాగతం పలికారు. (స్వవి)

—:0:—

గుడ్లవల్లేరులో పాలపోటీలు

గుడ్లవల్లేరు, జనవరి 3: అఖిల భారత పాల పోటీలు గుడ్లవల్లేరులో జరిగాయి. శ్రీ వల్లభనేని వరప్రసాదరావుగారి ఒంగోలు జాతి ఆవు 24 గంటల్లో 12.07 లీటర్ల పాలు యిచ్చి కృష్ణాజిల్లాలో ప్రథమ స్థానంలో వచ్చింది.

దేశంలో వివిధ ప్రాంతాలలో యిలాంటి పోటీలను నిర్వహించి పాల రికార్డు ప్రకారం విజేతలను ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాలను నిర్ణయిస్తారు.

కుంభమేళాకు ఆంధ్రప్రదేశ్ మరో 6 రాష్ట్రాల పోలీసులు

అలహాబాద్, జనవరి 3: కుంభమేళాకు వచ్చే యాత్రికుల సహాయార్థం ఏడురాష్ట్రాల నుంచి దాదాపు 208 మంది పోలీసులు వస్తున్నారు. ఇతర రాష్ట్రాల పోలీసులు కుంభమేళాకు రావడం ఇదే ప్రథమం.

మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఒరిస్సా, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళరాష్ట్రాల నుంచి వస్తున్న పోలీసులు భాష తెలియని యాత్రికులకు సహాయ పడతారు.

కుంభమేళా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్.ఎస్. త్రిపాఠి విలేఖరులతో మాట్లాడుతూ, జనం విపరీతంగా వచ్చే యిలాంటి ఉత్సవాలకు వివిధ ప్రాంతాలనుంచి యాచకులు, జేబుదొంగలు ఇతర అసాంఘిక శక్తులు కూడా పెద్ద సంఖ్యలో వస్తారని, యాత్రికులు, వారి బారిపడకుండా చూడటం అవసరమని అన్నారు. అలాంటి వారిని యితర రాష్ట్రాలనుంచి వచ్చే పోలీసులు ఒకకంట కనిపెట్టి వుంటారని ఆయన చెప్పారు.

యాత్రికులకు ముఖ్యంగా హిందీయేతర ప్రాంతాలనుంచి వచ్చే వారిని స్నానఘట్టాలకు చేర్చడానికి గూడా పోలీసులు తోడ్పడతారన్నారు.

యాత్రికుల భద్రతకోసం త్రివేణిసంగం 500 మీటర్ల నిడివి రెండు మీటర్ల వెడల్పుగల పెద్దనైలాన్ వలను ఏర్పాటు చేస్తారు స్నానం చేసేవారికి నదిలో ఆయాఘట్టాల సిటీలాగా తెలిపే సూచీలు ఉంచుతారు.

ప్రాణరక్షణలో ప్రత్యేక శిక్షణ పొందిన దాదాపు 208 మంది పోలీసులను స్నాన ఘట్టాల వద్ద వుంచుతారు.

ఏ సమయంలోను 50 మంది ప్రయాణీకుల మించి అనుమతించరు.

యాత్రికులకు దారి చూపడానికి 108 మార్గదర్శక కేంద్రాలు నెలకొల్పుతున్నారు. స్నానానికి ముఖ్యమైన రోజులు పుష్య పూర్ణిమ, [జనవరి 5] మకర సంక్రాంతి [జనవరి 14], మౌని అమావాస్య [జనవరి 19] వసంత పంచమి [జనవరి 24] మాఘ పూర్ణిమ [ఫిబ్రవరి 5], శివరాత్రి [ఫిబ్రవరి 16].

కావలెను

గత 8 సం. ల నుండి దిగ్విజయముగా నడుపబడుచున్న మా శ్రీ శారదా కాన్వెంట్స్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన లేడీ టీచర్లు కావలెను. సాయంత్రము పనిచేయుటకు సమర్థులైన గ్రాడ్యుయేట్ కావలెను. దరఖాస్తు చేయుటకు చివరి తేది9—1—77.

అడ్రసు: K. V. Narayana & T.M K MohanRao, Managers)
Sri Sarada Convents,
Arundalpet, 5/5, Guntur

In the Court of the Munsiff Magistrate Kothapeta
O.S. 127/76

వాది : కొండ్రెడ్డి కాశీ విశ్వేశ్వరరావు.
ప్రతివాది : గిరిమళ్ళ రాజేశ్వరి అయిన నీ మీద వాది ప్రోనోటును బట్టి వేసిన దావాలో వాయిదా 28—1—1977 తేది అన్నీ ల పేటిని సి పు ఉదయం 11 గంటలకు హాజరు కావలెనని ఉత్తర్వు చేయబడినది. నీవు ఆ తేదీని కోర్టులో హాజరు కాని ఎడల నీ పరోక్షమందు దావా విచారణ జరుపబడును.

ఎ. బి సోమయాజులు,
వాది అడ్వొకేటు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదార్లు, భవనముల శాఖ, గుంటూరు-4

నోటిఫికేషన్ నెం. A 7/3129/76
తేది 21—12—76

వేలము నోటీసు

ఇందుమూలముగా యెల్లరకు తెలియచేయునది యేమనగా పెదనందిపాడు గ్రామ సమీపమున నల్లమడవాగు మీద నుండు వంతెన [రహదారులు, భవనములు శాఖ, గుంటూరు—పరుచూరు రహదారి కి. మీ. 30.4] దాటు వాహనములకు టోలు పన్ను వసూలు చేయు హక్కు ను [1—4—77 నుండి 31—3—78] వరకు కాలమునకు బహిరంగముగా 20—1—77వ తేది గురువారము సాయంత్రము 3—00 గంటలకు శ్రీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [రహదారులు భవనముల శాఖ, గుంటూరువారిచే వారి కార్యాలయము [గుంటూరు కలెక్టరు ఆఫీసు ఆవరణలో గలదు] లో వేలము వేయబడును దీనికి సంబంధించిన షరతులు వగయిరాలు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు [రహదారులు, భవనము శాఖ] కార్యాలయములో పొందవచ్చును.

(సం) ఇ. ఇ. పీటర్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, [R & B]
గుంటూరు, 30.12.76.

ఆగ్నేయ రైల్వే
ఎవ్వరికి చెందని కయిము చేయబడని మరియు డెలివరు తీసుకొనని సరుకుల వేలము అమ్మకము

బుక్ చేసినది లేక బుక్ చేయబడిన, ఈ రైల్వే ఆఫీసులో ఒక నెల రోజులకు మించి ఉన్నట్టి కన్‌సైన్‌మెంట్లను, వాటి రైల్వేకు చెల్లించవలసి యున్న అన్ని చార్జీలను 15 రోజులలోగా చెల్లించి డెలివరీ తీసుకొనని యెడల, వాటిని విజయనగరం స్టేషన్ గూడ్సు షెడ్డు ఆవరణలో 25/26 1.77 తేదీలలో ఉ. 10గంటలకు బహిరంగ వేలము వేయబడును.

అవసరమైతే అమ్మకములు అన్ని లాట్లు పూర్తి అగుటకు తర్వాతి పని రోజున కూడ కొనసాగించబడును.

అమ్మకమునకు ఉన్న సరుకులను విజయనగరం వద్ద వేలము రోజుకు 1 రోజు ముందుగా ఉ. 8 00 గంటల నుండి సా. 6.00 గంటల వరకు చూసుకొనవచ్చును.

ఏ కన్‌సైన్‌మెంటుగాని ఏ దశలోనైనను, ఎట్టి కారణము చూపకుండా అమ్మకమునుండి మినహాయించుటకు రైల్వేకు హక్కు ఉన్నది. విజయము పొందిన పాటదారులు పాట మొత్తమును వెంటనే చెల్లించి రైల్వే ఆవరణ నుండి వెంటనే తీసుకుని వెళ్లవలెను.

డివిజనల్ కమర్షియల్
సూపరింటెండెంటు,
వాల్తేరు

కావలెను

హిందూ కాలేజి హైస్కూలు, మచిలీపట్నం హైస్కూలులో పనిచేయుటకు, ఇంగ్లీషు, సోషల్ బోధించుటకు ఒక B.A, B Ed కావలెను. దరఖాస్తులు ఈ క్రింది వారి పేర 19 1.77 లోగా పంపవలెను. దరఖాస్తుకాపీ కృష్ణాజిల్లా D E Oగారికి కూడ పంపవలెను.

డి. ఎం. సూర్యనారాయణశాస్త్రి,
సెక్రెటరి అండ్ కరస్పాండెంట్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ (నీటి పారుదల విభాగము)
ఇరిగేషన్ సర్కిల్, నెల్లూరు

చిట్ టెండరు నోటీసు
నెం. 38/76—77 తేది 20-11-76కు
సవరణ

పనిపేరు :— నెల్లూరుజిల్లా —కోవూరు తాలూకా —దగదర్తి రాచర్లపాడు కాలువ అభివృద్ధి పరచుట —కి. మీ. 0/0 నుండి 767 [మై 0/0 నుండి 4/6—250అ.] వరకు.

టెండరు తీసుకొనుటకు పొడిగించబడిన కాలము : 31—1—77.

టెండరు డాక్యుమెంట్లు అమ్మకపు కాలము : 24—1—77 నుండి తేది 28.1.77వరకు ఆఫీసు పనివేళలలో.

దరఖాస్తులు తీసుకొనుటకు పొడిగించబడిన తేది: 24—1—77 సాయంత్రము 5 గం వరకు.

(సం) కె వి రామమోహన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, ఐ అండ్ పి. డి.,
ఇరిగేషన్ సర్కిల్, నెల్లూరు—3.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు
టెండరు నోటీసు నెం. 1/77

స్పెసిఫికేషన్ నెం: SS/KTPS/AEP-I/1/77 నుండి
స్పెసిఫికేషన్ నెం SS/KTPS/AEP I/22/77 వరకు.

ఈ క్రింద వివరించిన పనులకు "ఒక్కొక్క పనికి విడివిడిగా" సామగ్రి సప్లయి చేయుటకై యీ క్రింది వివరములు వరుసపై వ్రాసి సీలు వేసిన కవర్లలో యీ క్రింది ఆఫీసునకు, ఆయా స్పెసిఫికేషనులకు యెదురుగా తెలుపబడిన తేదీలలో మధ్యాహ్నము 2 గంటలవరకు అందుకొనబడి, అదే దినమున సా. 3 గంటలకు హాజరైవున్న టెండరరు, లేక వారి అధికారపూర్వకమైన ప్రతినిధులయెదుట తెరువబడును. "(ఎ) స్పెసిఫికేషన్ నెం .... పన్నులు కొరకు (ఎ) డిమాండ్ డ్రాఫ్టు / కాల్ డిపాజిట్ నెం .... తేది ... ద్వారా చెల్లించిన ధరావతు సొమ్ము (బి) ధరావతు, క్రింద చెల్లించిన సొమ్ము టెండరు విలువలో 2½% రెండున్నర శాతం) అని సరిగ్గాపై చేయబడినది. (డి చెల్లింపుల విషయములో బోర్డువారి షరతులు అంగీకరించబడినవి. (ఇ) రేట్లు ....వ కు అమలునందుండగలవు

(ఎ) స్పెసిఫికేషన్ నెం: 1 నుండి 11 వరకు
తేది 2—2 -1977 న లేక అంతకు ముందుగా.

(బి) స్పెసిఫికేషన్ నెం: 12 నుండి 22 వరకు
తేది 3—2—1977 న లేక అంతకు ముందుగా.

టెండరు స్పెసిఫికేషన్‌ల తీసికొన్న టెండరర్లు మాత్రమే తమ కొటేషనులు సంపవలెను పైన తెలిపినవిధముగా కవరుపైన వ్రాయకుండా అందుకొనబడు టెండర్లు తెరువకుండ త్రిప్పి పంపివేయబడును.

(1) ఫ్లోట్‌చార్జి 250 వోల్టులు ఏ. సి. 50 వాల్టు) డి. సి. 15 ఆంప్సు (2) 12 వాల్టు గంటకు 200 ఆంప్సు ఎక్స్‌పైడ్ బ్యాటరీ-లేదా అందుకు సమానము (3) ఎ. ఎన్—12 స్కేలుపైపు, పోర్సిలిన్ బెండ్లు, ఫ్యూజ్ బటనుస్విచ్‌లు, ఫ్యూజ్‌వైర్లు, స్పేర్లు, స్పెసిఫికేషన్ ప్రకారము డయల్ థర్మో—మీటర్లకు (4) టిన్ని నమూనాలో నేవీ బ్లాక్ కాత్ 71 సెం మీ. బి. 17 లేక అందుకు సమానము. (5 మెసెర్స్ ఇన్ స్ట్రుమెంటేషన్ లిమిటెడ్, కోటా, వారిచే సప్లయిచేయబడిన రష్యన్ టైపు మోటారులకు రీప్లైండర్ 6) రో—అప్— టర్మినల్స్ 500 వాల్టు, 2.5 ఎం. ఎం. 2. (7 ప్రభుత్వ ఆమోదముగల సర్టిఫికేటుతో 300 ఎ టి మరియు 550 ఓ సి—అనగా ర్యాక్ టికెట్—203 కి సమానమైన దానికి [illegible] (8) "ఏ" స్టేషన్‌వద్ద ఫైర్ ఫైటింగ్ ఇంజనుకు బ్యాటరీ స్టోరేజి విభాగము తయారు చేయుట, సప్లయి చేయుట, ఎక్టింగుట, మరియు పని చేయించుట (9) స్విచ్ బోర్డు నుండి అవసరమైన అప్లికేషనులకు పీజెల్ సప్లయి మరియు ఎక్స్‌టెన్షన్ పన్నెయి. పొందుటకుగాను ఒక్కొక్క '0' మీటరు స్విచ్‌గేరు రూములకు స్విచ్‌బోర్డుల ఫ్యాబ్రికేషన్. (10) రైల్వే టాంకు వాగనుల నుండి ఫర్నేస్ ఆయిలు తోడుటకు వీలుగా కాపర్ కోవిలిమూడ మోటారు మరియుస్టార్టరుతో ఒక గేర్ పైపు పంపుసెట్టు 11) టర్బయిన్‌తో నడుపబడు బాయిలర్ ఫీడ్ పంపునకు అల్యూమినియం ఆరాయ్ లుతో డిస్క్‌ల్స్ 12) ఏర కంప్రెషర్ వాల్వు అసెంబ్లీ స్పేర్స్ (రాడ్ మరియు ఆర్ జెక్షన్ నింపబడినవి) (13 టర్బయిన్ హెచ్. పి. హీటర్లు మరియు ఎల్. పి. కేసింగు యొక్కటుగా ఫైర్‌లో స్ప్రింగులు. (14) కన్‌డెన్సర్ వాటర్ బాక్సు ఫిరింగ్ కొరకు గస్ కెట్ తయారుకొరకై 6 ఎం ఎం. మందం, 150 ఎం ఎం వెడల్పు గల రబ్బరు ప్యాకింగ్ షీటు, (15) 10 కే.వి.ఏ 415 / 415 వి డెల్టా—స్టార్ లైటింగ్ ట్రాన్స్‌ఫార్మర్ (16) పరివారికి డస్ట్ కు మ్లిండ్లు 17) కేబులుగల చేతి దీపములు (18) హాక్‌సా బ్లేడు — స్పెసిఫిక్ స్కిట్ 12" x 18టి.పి. 1, 18" x 18 టి.పి. 1 19) ఫ్లూ గ్యాస్ లయిన్ హీటరు (20) 600 ఏ.హెచ్. బ్యాటరీలు డి. సి. డిస్ట్రిబ్యూషన్ బోర్డులు 21) వాక్యూమ్ ట్యూబులు (22) హెచ్. పి. అండ్ ఎల్ పి. ఛైసిన్ విధానమును ఎక్స్‌ప్యాన్షనల్ స్పేర్సు.

